గ్రామాల అభివృద్ధికి జిల్లా పరిషత్ ప్రాధాన్యత

ఘట్‌కేసర్,జూలై3: గ్రామాల అభివృద్ధికి పూర్తి స్థాయిలో జిల్లా పరిషత్ కృషి చేసిందని జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్,పోచారం మున్సిపాలిటీలు మండల గ్రామాల్లో బుధవారం జిల్లా పరిషత్ నిధులు దాదాపు రూ.1కోటికి పైగా నిధులతో చేపట్టిన పలు అభివద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో రూ.2లక్షల,50వేలతో చేపట్టిన అంగన్‌వాడీ కేంద్రానికి ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు.గ్రామాల్లో ప్రజలకు కనీస సౌకర్యాలను కల్పించడంలో జిల్లా పరిషత్ ప్రత్యేక స్థానం సంపాదించుకుందన్నారు. ముఖ్యంగా ప్రజలకు రోడ్లు,డ్రైనేజీ తాగునీరు,కమ్యూనిటీ భవనాలు,విద్యుత్ సరఫరా వంటి సౌకర్యాలను జిల్లా పరిషత్ గ్రామాలకు కల్పించిందని పేర్కొన్నారు.దీంతో పంచాయతీలో సంపూర్ణ అభివృద్ధిని జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో సాధించాయని తెలిపారు. కార్యక్రమంలో పోచారం చైర్మన్ బి.కొండల్‌రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్డ్యానాయక్, కౌన్సిలర్లు సాయిరెడ్డి, రాజశేఖర్,బి.హరిప్రసాద్ రావు,మహేష్,ధనలక్ష్మి,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిశుభ్రమైన నగరంగా జవహర్‌నగర్‌ను మార్చుతాం

జవహర్‌నగర్, జూలై 3: పరిశుభ్రమైన నగరంగా జవహర్‌నగర్‌ను మార్చుతామని కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం కార్పొరేషన్ అంబేద్కర్‌నగర్‌లోని బాబు జగ్జీవన్‌రామ్ కమ్యూటీహాల్ పరిసర ప్రాంతాలను కమిషనర్ సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలం సంభవిస్తున్న వేళ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ఈగలు, దోమలు వ్యాపించకుండా పిచ్చిమొక్కలను తొలగిస్తామన్నారు. కమ్యూనిటీహాల్ పక్కన చదును చేసి విశాలమైన క్రీడా మైదానం చేసి యువతకు ఉపయోగపడేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక యువకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణ సజావుగా జరగాలి

మల్కాజిగిరి డివిజన్ బాలసరస్వతినగర్ కాలనీలో పారిశుధ్య నిర్వహణపై అవగాహనా ర్యాలీని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి, జూలై 3: పారిశుధ్య నిర్వహణ సజావుగా జరగాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. బుధవారం బాలసరస్వతి నగర్ కాలనీలో బస్తీ ప్రణాళికలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత అందరి భాద్యతఅని అన్నారు. చెత్తను రోడ్లపై, నాలాల్లో వేయవద్దని, ఉదయాన్నే కాలనీలకు వచ్చే స్వచ్ఛ ఆటోలో వేయాలని సూచించారు. నాలా నిర్మాణపనులను వేగంగా పూర్తి చేయాలని, ప్రైవేటు స్థలం నుంచి వెళ్తున్న నాలాకు పరిహారం ప్రభుత్వ వెంటనే అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ మహేష్, ఏఈ దీపక్, రేమేష్, శ్రీనివాస్, గిరి, బాలమణి, రాములు, ప్రవీణ్, భాస్కర్, రమేష్, మూర్తి, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న వైస్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డి

మేడ్చల్, జూలై 3 : మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో చేపట్టిన సీసీ రోడ్డు పనులను చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహా రెడ్డి కౌన్సిలర్ అర్చన సందీప్ గౌడ్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి, నాయకులు సందీప్ గౌడ్, మహేశ్ యాదవ్, సాయి కమల్ గౌడ్, షేక్ ఇబ్రహీం, మల్లేశ్ యాదవ్, ఫెరోజ్ ఖాన్, ఇర్ఫాన్, మల్లేశ్, లక్ష్మి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

శామీర్‌పేట, జూలై 3: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు ఎంపీపీ ఎల్లూభాయిబాబు అన్నారు. శామీర్‌పేట మండలంలోని శామీర్‌పేట బాబుజగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్ వద్ద నీటి ట్యాంక్ ఏర్పాటుకు, అలియాబాద్‌లోని మార్కండేయ ఆలయం వద్ద బోరుబావి ఏర్పాటుకు తదితర గ్రామాల్లో ఎంపీటీసీల నిధులతో బుధవారం భూమి పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు శ్రీనివాస్, అశోక్, సాయిబాబా, భూమిరెడ్డి, కుమార్, ఉప్పలయ్య, బాబు, రవి, శ్రీనివాస్, రమేశ్, చిన్నబాబు, సాయి, మురళి, దాసు, అలియాబాద్‌లో పడిగె రవి, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం

మల్లాపూర్, జూలై 3: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎక్కువ శాతం రావడంతో అదనపు గదులను నిర్మించడం పట్ల వారికి ఎంతో సౌకర్యంగా ఉంటుందని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో మంజూరు చేసిన రూ.13.5 లక్షల నిధులతో ఆయన అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, ప్రవీన్, దయాకర్‌రెడ్డి, భాస్కర్, శ్రీనివాస్, రఘు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ

మల్లాపూర్, జూలై 3: ఎమ్మార్పీఎస్ ఉద్యమం 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన రవీంద్రభారతిలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు జాతీయ అధ్యక్షురాలు రుక్కమ్మ, ప్రధాన కార్యదర్శి నర్సింహ, ఉపాధ్యక్షురాలు, బాగ్యమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం జ్యోతి మాదిగలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ కైలాసగిరిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాల వద్ద ఆవిర్భావ దినోత్సవ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ వేడుకలకు ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకులు పెద్ద ఎత్తున తరలి రావాలని వారు పిలుపునిచ్చారు.

మురుగు రహిత డివిజన్‌గా తీర్చిదిద్దుతాం

జవహర్‌నగర్, జూలై 3: మురుగు రహితంగా 28వ డివిజన్‌గా తీర్చిదిద్దుతామని కార్పొరేటర్ నిహారికగౌడ్ అన్నారు. బుధవారం 28వ డివిజన్ వికలాంగుల కాలనీలో రూ. 3లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కార్పొరేటర్ నవీన్‌కుమార్, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్, నాయకులు రమేష్‌చారి,బాల్‌రాజ్, వెంకటేష్, చెన్నారెడ్డి, మిట్టు, భిక్షపతి, మంజుల, విజయలక్ష్మి, సుధా తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీ కొని బాలుడు మృతి

మేడ్చల్, జూలై3: ద్విచక్రవాహనం ఢీకొని బాలుడు మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... బీహార్ రాష్ట్రానికి చెందిన అమిత్‌కుమార్ కుటుంబంతో కలిసి మేడ్చల్‌కు వలస వచ్చి ఉమానగర్‌లో నివాసం ఉంటున్నాడు.మంగళవారం తన కుమారుడు ఆయాష్ (8) సమీపంలో ఉంటున్న అమ్మమ్మ ఇంటికి నడుచుకుంటు వెళ్తుండగా లక్ష్మీఅపార్ట్‌మెంట్ సమీపంలో గుర్తుతెలియని బైక్ వెనుక నుంచి వేగంగా వచ్చి ఆయాష్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆయాష్ తలకు తీవ్రగాయాలు కావడంతో స్థానికులు చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. బుధవారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు



మేడ్చల్ ఎంపీపీ రజితారాజమల్లారెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



శామీర్‌పేట మండల పరిషత్ సమావేశంలో పదవీ కాలం పూరైన సందర్భంగా ఎంపీపీ ఎల్లూభాయిబాబు, జడ్పీటీసీ అనితలాలయ్య, ఎంపీటీసీలను సన్మానిస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.

అభివృద్ధిలో అగ్రగామి మేడ్చల్

- అంకితభావంతో పని చేయాలి
- ప్రజాప్రతినిధులు ఎప్పుడు ప్రజలతోనే ఉండాలి
- ముగిసిన జడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీకాలం
- అమోఘమైన సేవలు అందించారని కితాబు
- సన్మానించిన ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

మేడ్చల్, జూలై 3: అభివృద్ధిలో మేడ్చల్ మండలంతో పాటు నియోజకవర్గం అగ్రగామిగా నిలిచిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఎంపీపీ రజితారాజ మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో మేడ్చల్ నియోజకవర్గ వినూత్నంగా ఉందన్నారు. 7 మున్సిపాలిటీలు, 3 కార్పొరేషన్‌లు, 61 గ్రామ పంచాయతీలతో అతి పెద్ద నియోజకవర్గంగా ఉందన్నారు. ఈ నియోజకవర్గంలో గతంలో మెజార్టీ ప్రజాప్రతినిధులను బీఆర్ఎస్ కైవసం చేసుకుందని తెలిపారు. పట్టణాలు, మండలాలను ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. ఊరూరా రోడ్లు, వీధి దీపాలు, తాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తదితర సౌకర్యాలు సమకూర్చామన్నారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లను సొంత నిధులతో పాటు ప్రభుత్వ నిధులను తీసుకువచ్చి అభివృద్ధి చేశామని తెలిపారు. సొంత నిధులతో సైతం ఆలయాల పునరుద్ధరణ, రోడ్లను నిర్మించామని తెలిపారు. ప్రజలు, ప్రజాప్రతినిధులతో సహకారం వల్లే ఇది సాధ్యమైందన్నారు. నిరంతరం ప్రజల్లో ఉండి, పని చేసే నాయకులకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందని ఆయన చెప్పారు. ఎంపీపీ రజితారాజ మల్లారెడ్డి మాట్లాడుతూ తోటి ఎంపీటీసీలు, సర్పంచ్‌లతో పాటు కుటుంబ సభ్యులు ఇచ్చిన సహకారంతో రెండున్నరేళ్ల పాటు మండలాన్ని ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. పాలనలో సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు శైలజారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్‌లు సురేశ్ రెడ్డి, రణదీప్‌రెడ్డి, ఎంపీడీవో వసంత లక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు ఉన్నారు.

ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

● **ఘట్‌కేసర్:** అధికారం ఉన్నా,లేకున్నా ప్రజాప్రతినిధులు ఎప్పుడు ప్రజలతో ఉంటేనే ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటారని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. బుధవారం ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సుధర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీల ఆత్మీయ సమ్మేళనంలో మల్లారెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రిగా మేడ్చల్ నియోజకవర్గానికి సేవలు అందించానని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి పూర్తి స్థాయిలో జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులు, దాతలు,సొంత నిధులతో నియోజక వర్గం ప్రజలకు మౌలిక వసతులను కల్పించామని మల్లారెడ్డి పేర్కొన్నారు. 24గంటలు కష్టపడి నియోజక వర్గాన్ని అభివృద్ధి పర్చామని పేర్కొన్నారు.నియోకవర్గంలో మంచి పాలనా నాయకత్వాన్ని తయారు చేశానని తెలిపారు.పార్టీలు వేరైనా పోటీ పడి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశామని మల్లారెడ్డి వివరించారు. ఎంపీటీసీలను శాలువాతో ఎమ్మెల్యే మల్లారెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో అధికారులు,మాజీ సర్పంచ్‌లు,నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

● **శామీర్‌పేట:** ఏ పదవిలో ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమ, సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పని చేసినప్పుడే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతామని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. శామీర్‌పేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే 5 ఏండ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్న జడ్పీటీసీ, ఎంపీటీసీలను బుధవారం సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ప్రజలకు సుపరిపాలన అందించేందుకు ప్రతి ఒక్కరు కంకనబద్ధులై పని చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అనుక్షణం పని చేసిన ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు రాబోయే రోజుల్లో మంచి అవకాశాలు వస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాలను పట్టణాలుగా అన్ని రంగాల్లో తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్న పాలకవర్గం, అధికార యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ పదవి కాలంలో గ్రామాల అభివృద్ధికి పూర్తి సహకారం అందజేసిన అధికారులు, ప్రజలకు రుణపడి ఉంటామని పాలకవర్గ సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు వత్సలాదేవి, మమతభాయి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, ఎంపీపీలు ఎల్లూభాయిబాబు, హరికమురళిగౌడ్, జడ్పీటీసీలు అనితలాలయ్య, హరివర్ధన్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు శ్రీనివాస్‌రెడ్డి, సుజాత తిరుపతిరెడ్డి,ఎంపీటీసీలు,ఎంఈవో వసంతకుమారి,ఏవోలు రమేశ్, కృష్ణవేణి,సూపరిటెండెంట్ సంపత్ కుమార్, అధికారులు, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసిన కుషాయిగూడ సంక్షేమ సంఘం ప్రతినిధులు

చర్లపల్లి, జూలై 3: నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీల సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టనున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించి ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారుల నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతూ కుషాయిగూడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుషాయిగూడలోని పలు కాలనీల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించి నూతన డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా డ్రైనేజీ నిర్మాణం పూర్తయిన కాలనీల్లో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. వీధిదీపాల నిర్వహణ మెరుగుపర్చడంతో పాటు పారిశుధ్య పనులను వేగవంతం చేయనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో కుషాయిగూడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, శివకుమార్‌గౌడ్, చక్రపాణిగౌడ్, వెంకటేశ్, కిశోర్ గౌడ్, నంద్, సురేశ్, గణేశ్, ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ ఫీజులో రాయితీ కల్పించాలి

ఏఎస్‌రావునగర్ డివిజన్ సెంట్ థెరిస్సా హైస్కూల్‌లో పేద విద్యార్థులకు స్కూల్ ఫీజులో రాయితీ కల్పించాలని కోరుతూ స్కూల్ యాజమాన్యంతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చర్చించారు.ఎమ్మెల్యే వెంట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, నాయకులు సాయిజెన్ శేఖర్ ఉన్నారు.

బీజేపీ నాయకుడిని ఎమ్మెల్యే పరామర్శ

ఉప్పల్: నాచారానికి చెందిన బీజేపీ రాష్ట్ర నాయకులు ఎంపాల పద్మారెడ్డి అనారోగ్యంతో ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బుధవారం హాస్పిటల్‌కు వెళ్లి, పరామర్శించారు. కార్యక్రమంలో గ్రేటర్ బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల జారీలో ఆలస్యం చేయొద్దు

నేరేడ్‌మెట్, జూలై 3: ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను జారీ చేయడంలో ఆలస్యం చేయకుండా వెంటనే అందజేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మల్కాజిగిరి తహసీల్దార్ సీతారంకు ఎమ్మెల్యే మర్రి రాజశేకర్ రెడ్డి, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, అగ్నిమాపక కేంద్రం, ముస్లిం శ్మశానవాటికకు స్థలాన్ని కేటాయించాలని,మల్కాజిగిరిసర్దార్‌పటేల్‌నగర్‌లో 74మంది భూ నిర్వాసితులకు పునరావాసం కల్పించాలని, చంద్రబాబునాయుడు కాలనీకి చెందిన కొంతమందికి ఇండ్ల పట్టాలు గతంలో ఇవ్వనివారికి ఇండ్ల పట్టాలను అందజేయాలని, మహేంద్రహిల్స్‌లోని సర్వే నంబర్ 84బై ఏ లోని భూమిని సర్వే చేయించాలని వినతి పత్రంలో పొందుపరిచి తహసీల్దార్‌కు అందజేశారు. అందుకు తహసీల్దార్ సీతారం స్పందించి వేగంగా సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం గౌతంనగర్ డివిజన్ ఐఎన్ నగర్, జేఎల్ఎస్‌నగర్ హిల్‌టాప్ కాలనీలో తాగునీటి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మె ల్యే దృష్టికి తెచ్చారు. వెంటనే తాగునీటి సమస్య రాకుండా చూస్తామని ప్రజలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు మీనా ఉపేందర్‌రెడ్డి, మేకల సునీతారామయాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

ఉప్పల్, జూలై 3: ఉప్పల్ సర్కిల్ పరిధిలోని హబ్సిగూడ స్ట్రీట్‌నెం8-రామంతాపూర్ రోడ్డు లోనిచౌరస్తాలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాన్ని జీహెచ్ఎంసీ అధికారులు బుధవారం కూల్చివేశారు. ఉదయం పోలీస్ బందోబస్తు మధ్య నిర్మాణం కూల్చివేతలు చేపట్టారు. అదేవిధంగా ఉప్పల్ భగాయత్‌లోని అనుమతులు లేని షెడ్లు, వాణిజ్య సముదాయా లను సీజ్ చేశారు. పలువురికి నోటీసులు జారీ చేశారు. అక్రమ నిర్మాణాలను ప్రొత్సహించడం, అధికారుల నిర్లక్ష్యంపై ఉప్పల్ ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేయడం, పేదలను ఇబ్బందులు పెట్టవద్దని సమీక్షా సమావేశంలో ఆదేశించడంతో జీహెచ్ఎంసీ అధికారులు అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు.

ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి

ఉప్పల్, జూలై 3: ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి అన్నారు.మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఉప్పల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం నిరసన చేపట్టారు. తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా నేతలు పాల్గొన్నారు.

అటెండర్‌కు సన్మానం

మేడ్చల్, జూలై 3: మేడ్చల్ మండలపరిషత్ కార్యాలయంలో సుధీర్ఘ కాలం పాటు పని చేసి ఉద్యోగ విరమణ చేసిన అటెండర్ మల్లేశ్‌ను మాజీ ఎంపీపీ పద్మాజగన్ రెడ్డి దంపతులు బుధవారం ఘనంగా సన్మానించారు. అర్థతులం బంగారం,కొత్త బట్టలుఅందజేసి, శాలువా, పూల మాలలతో సత్కరించి, భావి జీవితంలో సంతోషంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు.



కులాంతర వివాహాలకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు

మల్కాజిగిరి/నేరేడ్‌మెట్, జూలై 3: కులాంతర వివాహాలు చేసుకుంటున్న యువతకు ప్రభుత్వాలు అండగా నిలబడి ప్రోత్సాహకాలు అందిస్తుందని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం వినాయకనగర్ డివిజన్‌కు చెందిన తాళ్ళూరి పవన్ రాజేష్ (ఓసీ) సీమల పుష్పలత (ఎస్సీ) వీరు కులాంతర వివాహం చేసుకున్నారు. వేర్వేరు కులాలకు చెందిన యువతీయువకులు వారి వివాహానికి సంబంధించిన ఆధారాలలో సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. అధికారులు విచారణ చేసి అర్హులుగా గుర్తించి ప్రభుత్వానికి నివేదిక పంపారు. ఈ జంటకు ప్రభుత్వం నిధులు రూ. 2లక్షల50వేలు మంజూరు చేసింది. మంజూరైన చెక్కును బుధవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులు శ్రీకర్‌రెడ్డి, పాండు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రమౌలి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

కులాంతర వివాహం చేసుకున్న దంపతులకు మంజూరైన చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మేడ్చల్‌లో..

మేడ్చల్: వేర్వేరు కులాలకు చెందిన గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని చంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కండ్లకోయలో నివాసం ఉండే మనీషా, సిద్దిరాంలు ఇష్టపడి పెళ్లి చేసుకున్నారు. కులాంతర వివాహం చేసుకున్న వారికి స్థానిక నాయకులు, మాజీ మంత్రి మల్లారెడ్డి సహకారంతో ప్రభుత్వం రూ.2.5 లక్షలు మంజూరు చేసింది. ఇందుకు సంబంధించి ఫిక్స్ డిపాజిట్ పత్రాలను మల్లారెడ్డి బోయినిపల్లి తన క్యాంపు కార్యాలయంలో వారికి ఎమ్మెల్యే మల్లారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అధినేత‌ను కలిసిన ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు

పదవీ కాలం ముగియనున్న సందర్భంగా మండల సర్వసభ్య సమావేశం అనంతరం బుధవారం ఎంపీపీ రజితారాజమల్లారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు, మాజీ సర్పంచ్‌లు, నాయకులు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో కలిశారు. -.మేడ్చల్

గుర్తు తెలియని మృతదేహం స్వాధీనం

చర్లపల్లి, జూలై 3: గుర్తు తెలియని మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్న సంఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఏఎస్‌రావునగర్ డివిజన్ టీఎస్ఐఐసీ కాలనీ, వసుంధర కాలేజీ వద్ద గుర్తుతెలియని వ్యక్తి (55) కిందపడి ఉండటంతో స్థానికులు గమనించి కుషాయిగూడ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు 108 అంబులెన్స్‌కు ఫోన్ చేయడంతో సిబ్బంది వచ్చి చూడగా వ్యక్తి మృతి చెందడంతో వెంటనే పోలీసులు గాంధీ దవాఖానకు తరలించారు. వ్యక్తి వివరాలు తెలిస్తే తమకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బైక్ మెకానిక్‌లకు అండగా ఉంటాం..

మల్కాజిగిరి,జూలై3: బైక్ మెకానిక్‌లకు అండగా ఉంటామని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం అల్వాల్ యూనియన్ మెకానిక్ డే సందర్భంగా సత్య పెట్రోల్ బంక్ వద్ద కార్పొరేటర్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాజు, రాజేష్‌కన్న గౌడ్, గిరి, యాదగిరి, అరుణ్, సాజిద్, శ్రీనివాస్,సందీప్, రాము, మాధవ్‌రెడ్డి, శ్రీశైలం, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

మేడ్చల్, జూలై 3: జాతీయ రహదారి పక్కన ఉన్న విద్యుత్ లైన్‌ను మార్చనున్న కారణంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం విధించనున్నట్లు మేడ్చల్ ఏడీఈ ఒక ప